

సృజనాత్మకతకు అద్దం పట్టిన స్మార్ట్ కిడ్జ్ ఇన్‌స్పైర్-2022...3లో


keratam.in
www.digital.keratam.in

# కెరటం

డిజిటల్ విప్లవం

బుధవారం,21 డిసెంబర్ 2022 పేజీలు : 08


# బ్రాహ్మణుల సంక్షేమానికి రూ.100కోట్లు

## మంత్రి పువ్వాడ



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

**బ్రాహ్మణుల సంక్షేమానికి ఏటా రూ.100 కోట్లు**

**బ్రాహ్మణుల సంక్షేమానికి ఏటా రూ.100 కోట్లు**

**స్వరాష్ట్రం వచ్చాకే బ్రాహ్మణులకు సముచిత స్థానం**

**బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ఏర్పాటు**

**రాష్ట్ర రవాణాశాఖ మంత్రి అజయ్‌కుమార్**

**నిరుపేద బ్రాహ్మణుల సంక్షేమమే ధ్యేయం**

**తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ డాక్టర్ కేవీ రమణాచారి**

**ఖమ్మంలో ఆపర కర్మ భవన పనులకు శంకుస్థాపన**

తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటయ్యాక మొట్టమొదటిగా ఏర్పాటు చేసింది బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తేనని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఖమ్మం పంచాక్షరి కాలనీ వెలుగుమట్లలో రూ.75 లక్షలతో నిర్మించనున్న తెలంగాణ సంక్షేమ పరిషత్ ఆపర కర్మ భవన నిర్మాణ పనులను రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ కేవీ రమణాచారితో కలిసి సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఈ భవనానికి బ్రాహ్మణ సదనంగా నామకరణం చేయాలని కోరారు. స్థలాన్ని అందించిన దాత మాదిరాజు సీతారామారావును మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు ఏటా రూ.100 కోట్లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణేనని గుర్తుచేశారు. హైదరాబాద్‌లో 6 ఎకరాల్లో ఇంద్ర భవనంలా బ్రాహ్మణ సదనం నిర్మాణం పూర్తయి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉందన్నారు. తెలంగాణలో సబ్బండ వర్గాల ప్రజలు ఆనందంగా ఉంటున్నారనీ, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని విధాలుగా సంక్షేమం అందజేస్తూ దేశానికి ఆదర్శవంతమైన పాలన అందిస్తున్నారని అన్నారు.




keratam.in
www.digital.keratam.in
# కెరటం
డిజిటల్ విప్లవం
బుధవారం,21 డిసెంబర్ 2022
పేజీలు : 08



సృజనాత్మకతకు అద్దం పట్టిన స్మార్ట్ కిడ్జ్ ఇన్‌స్పైర్-2022...3లో

## కార్పొరేట్ తొత్తుగా బీజేపీ

### ప్రముఖ వైద్య నిపుణులు డా.వై.రవీంద్రనాథ్

పూర్తి వివరాలు లోపలి పేజీలో




### టేబుల్ టెన్నిస్

## జట్లు ప్రకటన



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

హైదరాబాద్ మహావీర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో ఈనెల 22వ తేదీ నుండి 25వ తేదీ వరకు జరిగే రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొనే జిల్లా జట్లను ఖమ్మం జిల్లా కార్యదర్శి సాంబమూర్తి మరియు జిల్లా అధ్యక్షులు డాక్టర్ సునీల్ కుమార్ జంగాల ప్రకటించారు. 11 సంవత్సరాల బాలికల విభాగంలో హార్వెస్ట్ టెండర్ రోడ్స్ కి చెందిన పర్స వంశిక చైతన్య టెక్నో స్కూల్ కు చెందిన శివాని 11 సంవత్సరాల బాలురు విభాగంలో తల్లాడ బాల భారతి విద్యాలయం చెందిన కోటగిరి హితేష్ ఈ హరి, ఎస్ కే ఫసల్, ఖమ్మానికి చెందిన సర్వజ్ఞ స్కూల్, విద్యార్థి చార్విక్, 13 సంవత్సరాల బాలికల విభాగంలో, టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ దానవాయిగూడెం కి చెందిన సిహెచ్ శరణ్య కే స్పందన చంద్ర, టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్, కుసుమంచికి చెందిన గాయత్రి, మౌనిక, కల్పన, కీర్తన, శ్రావణి, అనుష్క, సాజన, పూజిత శ్రీ, 13 సంవత్సరాల బాలు విభాగంలో గోర్కీ పబ్లిక్ స్కూల్ కు చెందిన పిట్టల మోహిత్, న్యూరిజ్ స్కూలుకు చెందిన పరిటాల జ్వలిత్, బేబీ మూన్ హై స్కూల్ కి చెందిన మామిడాల సంతోష్, 15 సంవత్సరాల బాలికల విభాగము నందు టేకులపల్లి టీ డబ్ల్యూ ఆర్ ఎస్ స్కూల్ కి చెందిన మామిడాల ధరణి డి స్నేహిత, వి సౌమ్య, నిరీక్షణ, అఖిల, షర్మిల రాణి, చంద్రిక రాణి, టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ అడవి మల్లెలకు చెందిన, హాసిని, 15 సంవత్సరాల బాలురు విభాగంలో మధిర చైతన్య టెక్నో స్కూల్ కు చెందిన కె సుహాస్ రెడ్డి, గోర్కీ పబ్లిక్ స్కూల్ కి చెందిన ఇనల అశ్విన్ విభాగంలో డాక్టర్ శశికుమార్ జొన్నలగడ్డ, మహబూబ్ అలీ, యాకూబ్ ఆలీ, ఎంపికయ్యారు. క్రీడాకారులకు క్రీడా దుస్తులను సూపర్డెంట్ ఇంజనీర్ సురేంద్ర గారు దుస్తుల పంపిణీ చేశారు చేశారు ఈ కార్యక్రమంలో ఖమ్మం పేరెంట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రావు గారు రామారావు పిట్టల కామేశ్వరి డోల లక్ష్మణ్, మామిడాల నాగేశ్వరరావు మేనేజర్ భారతి పాల్గొన్నారు.







## చెరకు రైతుల సమస్యలపై

# కేంద్రానికి వినతి

### కేంద్ర మంత్రి తోమర్‌కు ఎంపీలు, రైతు ప్రతినిధుల బృందం వినతి పత్రం

**న్యూఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్**

దేశంలో దక్షిణాది రాష్ట్రాల చెరకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించి, చెరకు రైతులకు సరైన న్యాయం చేయాలని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు నేతృత్వంలో తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఒరిస్సా తదితర రాష్ట్రాలకు చెందిన ఎంపిల బృందం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఒరిస్సా తదితర రాష్ట్రాలకు చెందిన ఎంపిలు సుమలత అంబరీష్, ఎల్ హన్మంతయ్య,శాంతా కుమారి, ఎ. గణేశమూర్తి,పి. స్వస్తి సుందరం చియా ( ఒరిస్సా ) పాటు చెరకు రైతు నాయకులు నల్లమల వెంకటేశ్వరరావు, ఎంపీ నామ నాగేశ్వరరావు నాయకత్వంలో మంగళవారం కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ ను కలిసి, చెరకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి, వినతి పత్రం అందజేశారు. చెరకు రైతులకు ఎఫ్ ఆర్ పి రేటు నిర్ణయించే విషయంలో దక్షిణ భారత రాష్ట్రాల రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, చెరకు రికవరీ రేటు 10.25కి పెంచడం వల్ల దక్షిణాది రాష్ట్రాల రైతులు దిగుబడి తగ్గి, తీవ్రంగా నష్టపోతున్నారని, దీనిని 8.5కి తగ్గించాలని ఎంపిల బృందం కేంద్ర మంత్రిని కోరింది. దిగుబడి తక్కువుగా ఉండడం వల్ల దక్షిణాది రాష్ట్రాల చెరకు రైతులు రూ.525 కోట్ల మేర నష్టపోతున్నారని అన్నారు.. రికవరీ పద్ధతిలో కాకుండా దేశ వ్యాప్తంగా ప్రతి టన్నుకు ధర నిర్ణయించి రైతుల నుంచి కొనుగోలు చేయాలని కోరారు. ప్రస్తుత సంవత్సరంలో క్వింటాలుకు రూ.305 గా



నిర్ణయించిన ఎఫ్ఆర్పి ధరను సమీక్షించి,దానిని రూ.350కి పెంచాలని కోరారు. చెరకు కోత, పెరిగిన రవాణా ఖర్చు, ఎరువుల ధర ఎస్ఆర్పి పెంపునకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఎంపీల బృందం కోరింది. చెరకు కోత, రవాణా 15- 16 నెలలు కావడం వల్ల రైతులు రుణం చెల్లించడంలో ఆలస్యం అవుతుందన్నారు. కనుక 12 నెలల తర్వాత అలస్యకాలానికి 15 శాతం వడ్డీని కలిపి, ఉత్తర్వులు ఇవ్వాలని లేదా చెరకు రుణ వాయిదా చెల్లింపుల్లో జాప్యం కారణంగా చెరకు పంట రుణానికి 20 నెలల చెల్లింపు వ్యవధిని ఏర్పాటు చేయాలని కోరారు. సిబిల్ స్కోర్ ప్రకారం రైతులకు రుణం అందనందున వ్యవసాయ రుణాలు ఇచ్చేటప్పుడు సిబిల్ స్కోర్ ప్రమాణాలను తొలగించాలని కేంద్ర మంత్రిని కోరారు. గతేడాది చెరకు దిగుబడి ఎఫ్ఆర్ పి రేటు ప్రమాణాల ఆధారంగా ప్రస్తుత సంవత్సరం చెరకు సరఫరా చేసిన రైతులకు ఎఫ్ ఆర్ పి రేటును లెక్కించి, రేటు చెల్లించడం అశాస్త్రీయమని పేర్కొన్నారు. షుగర్ కంట్రోల్ చట్టాన్ని సవరించాలని ఎంపీలు బృందం కోరింది. భారీ వర్షాలు, వాన చినుకులు, వరదల వల్ల చెరకు దెబ్బతింటుందని, వంటల బీమా పథకాన్ని అమలు చేసి, రైతులను ఆదుకోవాలని ఎంపిల బృందం కేంద్ర మంత్రిని కోరిందని ఎంపీ నామ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా రైతు వధకాలు అమలు చేస్తుందని తెలిపారు. వ్యవసాయానికి పెద్ద ఎత్తున ప్రాజెక్టుల ద్వారా సాగునీటి సరఫరా, 24 గంటల ఉచిత విద్యుత్, రైతు బంధు, రైతు బీమా వంటి పథకాలు అమలు చేస్తూ సీఎ కేసీఆర్ దేశానికే తెలంగాణ రాష్ట్రాన్ని దిక్సూచి గా చేసారని పేర్కొన్నారు.

సీఎం కేసీఆర్ వల్ల తెలంగాణలో వ్యవసాయం పండుగలా మారిందన్నారు. గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు పంట సాగుకు పెట్టుబడి సాయంగా రైతు బంధు సకాలంలో అందిస్తూ రైతుబంధుగా మారారని, ఫలితంగా తెలంగాణలో పంటల సాగు 1 కోటీ 60 లక్షల ఎకరాలకు చేరిందని అన్నారు.అంతేకాకుండా నేరుగా రైతుల వద్ద నుంచి పండించిన పంటనంతా ప్రభుత్వమే గిట్టుబాటు ధర ఇచ్చి కొనుగోలు చేస్తుందని నామ చెప్పారు. ఈ కార్యక్రమంలో నాలుగు రాష్ట్రాలకు చెందిన రైతు నాయకులతో పాటు దక్షిణ భారత రైతు సంఘాల సమాఖ్య అద్యక్షులు కోటపాటి నరసింహం నాయుడు, ప్రధాన కార్యదర్శి పి.కె. దైవ శిగామని,ఎంపీలు పి. స్వస్తి సుందర సియా (ఒరిస్సా), సుమలత అంబరీష్, హన్మంతయ్య, శాంతకుమారి ( కర్ణాటక), ఎ.గణేష్ మూర్తి ( తమిళనాడు), తెలంగాణ రాష్ట్ర రైతు నాయకులు నల్లమల వెంకటేశ్వ రరావు, తదితరులు పాల్గొన్నారు. కాగా అంతకముందు కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖా మంత్రి భగవంత్ కుమార్ కుభాను కూడా కలిసి, చెరకు రైతుల సమస్యలపై వినతి పత్రం అందజేశారు.

## సృజనాత్మకతకు అద్దం పట్టిన

వివరాలు 3వ పేజీలో

# స్మార్ట్ కిడ్జ్ ఇన్‌స్పైర్-2022







# సృజనాత్మకతకు అద్దం పట్టిన

# స్మార్ట్ కిడ్జ్ ఇన్ స్పైర్-2022

**ప్రారంభించిన జడ్పీచైర్మన్ కమల్‌రాజు..170 పైగా రకాల వివిధ ప్రాజెక్టులతో అబ్బుర పరిచిన చిన్నారులు**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

అణువు నుండి అంతరిక్షం దాకా అన్ని అంశాలను ప్రదర్శించి నగరంలోని "స్మార్ట్ కిడ్జ్" పాఠశాల చిన్నారులు తమ సృజనాత్మకతను నిరూపించు కున్నారు. ఉత్సాహంగా సాగిన ఇన్ స్పైర్-2022ను జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. చిన్నారుల ప్రదర్శనను ఆసక్తిగా తిలకించి వారి నుండి ప్రశ్నలు అడిగి వివరాలు తెలుసుకున్నారు. ముఖ్యంగా రోడ్ సేఫ్టీ ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు పాటించవలసిన జాగ్రత్తలు అదేవిధంగా పర్యావరణాన్ని కాపాడే దిశగా జాగ్రత్తలు అదేవిధంగా బాధ్యతలను గుర్తు చేస్తూ, రవాణా మార్గం, వాయు మార్గం, జలమార్గం,పవర్ ప్లాంట్ ప్రాజెక్టులు, సౌర శక్తి, సోలార్ విద్యుత్ ఉపయోగాలు ఇంధన ఉత్పత్తి దాని ద్వారా జరిగే ప్రయోజనాలు, సేంద్రియ వ్యవసాయంపై అవగాహన దాని ఉపయోగాలు, ప్రస్తుత నడుస్తున్న ఇంటర్నెట్ టెక్నాలజీ యొక్క ఉపయోగాలు తగు జాగ్రత్తలను పాటించడం తీసుకోవలసిన జాగ్రత్తలు విద్యార్థులు చక్కగా వివరించారు.
అదేవిధంగా రాజ్యాంగం దాని హక్కులు దాని బాధ్యతలు, పార్లమెంట్ భవనం, ఫ్రూట్స్, వెజిటేబుల్స్, ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ చిన్ననాటి నుండే విజ్ఞానం ఆలోచన శైలి, జ్ఞానం పెరగాలంటే ఇలాంటి ఇన్ స్పైర్ లు విద్యార్థులకు చాలా అవసరం అని, దానికి అనుగుణంగా పాఠశాల యాజమాన్యం ఇలాంటి ఇన్ స్పైర్ కార్యక్రమాలను నిర్వహించడం చాలా అభినందనీయమని, ఆయన అన్నారు. ఎంతో జ్ఞానంతో ముందుచూపుతో వారి జ్ఞానంతో చిరుప్రాయంలోనే వారి ఆలోచనను ప్రదర్శన రూపంలో నిలపటం పట్ల విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.







ఈ సందర్భంగా వారు చదువులో రాణించి మంచిత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన కోరారు. ఖమ్మంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ఏర్పాటు చేసిన సెట్టింగ్ ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడం కోసమే తాము ప్రతి సంవత్సరం "ఇన్ స్పైర్" కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని పాఠశాలలో ఏర్పాటు చేస్తున్నామని చదువుతోపాటు వారి ఆలోచన శైలి వారి ఆలోచన విధానం తదితర అంశాలతో కూడిన ప్రదర్శన విద్యార్థులు నిర్వహించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంఘం జిల్లా అధ్యక్షుడు %దీ%.రామచంద్రరావు కార్పొరేటర్ మోతారపు శ్రావణి సుధాకర్ అదేవిధంగా టూ టౌన్ సిఐ శ్రీధర్, పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.








# కార్పొరేట్ తొత్తుగా బిజేపీ

## వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల పాటల సిడి ఆవిష్కరణ సభలో డాక్టర్ యలమంచిలి రవీంద్రనాథ్



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

దేశాన్ని అన్ని రంగాల్లో తిరోగమన దిశగా బిజెపి తీసుకెళ్తోందని, కార్పొరేట్ తొత్తుగా వ్యవహరిస్తూ పెట్టుబడిదారులకు కట్టబెడుతోందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం 3వ రాష్ట్ర మహాసభల ఆహ్వానసంఘం అధ్యక్షులు డాక్టర్ యలమంచిలి రవీంద్రనాథ్ ఆరోపించారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల పాటల సీడీని స్థానిక మంచికంటి ఫంక్షన్ హాల్‌లో మంగళవారం ఆయన ఆవిష్కరించారు. కార్పొరేట్ కంపెనీలకు విచ్చలవిడిగా రుణమాఫీ చేస్తూ, రైతులు, వ్యవసాయ కార్మికులపై విపరీతంగా భారాలు మోపుతుందన్నారు. కార్పొరేట్ సంస్థలకు వివిధ బ్యాంకులు చేసిన రుణ మాఫీలను పరిశీలిస్తే విస్తుపోవాల్సి ఉంటుందన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ. 1.65 లక్షల కోట్లు, పంజాబ్ నేషనల్ బ్యాంక్ 59 వేల కోట్లు, ఐసిఐసిఐ రూ. 48వేల కోట్లు, ఐడిబిఐ రూ. 33 వేల కోట్లు, హెచ్.డి.ఎఫ్.సి.ఐ. 35,500 కోట్లు, ఇలా దాదాపుగా 32 లక్షల కోట్ల రుణాలను కార్పోరేట్లకు మాఫీ చేసిందన్నారు. కార్పొరేట్ కంపెనీలకు గ్రోత్ ఇన్సెంటివ్ పేరిట తక్కువ వడ్డీకి రుణాలు ఇవ్వడమే కాకుండా వాటిని మాఫీ చేస్తోందని, రైతులకు, పేదలకు మాత్రం అధిక వడ్డీలకు రుణాలిస్తూ అవి చెల్లించలేని పరిస్థితుల్లో వేధింపులకు గురి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మెరుగు సత్యనారాయణ, పొన్నం వెంకటేశ్వరరావు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నామ లక్ష్మినారాయణ, సదానంద్, రాష్ట్ర నాయకులు దేవేంద్ర, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి నందిపాటి మనోహర్, బివికె జనరల్ మేనేజర్ యెనిగండ్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణాలో బిజెపీని అడుగుపెట్టనివ్వం

## సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



నేలకొండపల్లి, కెరటం న్యూస్

తెలంగాణ రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీని ఎట్టి పరిస్థితుల్లో అడుగుపెట్టనీయకుండా అడ్డుకుంటామని అందుకు అవసరమైన ప్రణాళిక బద్ధంగా కలిసివచ్చే పార్టీలతో పొత్తు పెట్టుకుంటామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. మంగళవారం స్థానిక రావెళ్ల సత్యనారాయణ భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గుజరాత్ రాష్ట్రంలో ప్రజా సమస్యలను విస్మరించిన అధికార బిజెపి పార్టీ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో మత ఘర్షణలను సృష్టిస్తూ ముస్లింలపై నిత్యం దాడులు చేస్తూ సెంటిమెంట్లను రెచ్చగొడుతూ అధికారాన్ని దక్కించుకుందన్నారు. అదే హిమాచల్ ప్రదేశ్ లో ప్రజా సమస్యలను విస్మరించిన బిజెపిని ప్రజలు తిరస్కరించారన్నారు. రానున్న 2024 పార్లమెంటు ఎన్నికల్లో కేంద్రంలో బిజెపిని ఎదుర్కొనేందుకు బిజెపి వ్యతిరేక శక్తులతో కలిసి పనిచేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. గత ఏడాదికాలంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ మతతత్వ బిజెపి విధానాలను వ్యతిరేకిస్తూ సూటిగా ఆ పార్టీపై పోరాటాలను నిర్వహించడం శుభ పరిణామమన్నారు. అందులో భాగంగానే మునుగోడు ఎన్నికల్లో బిజెపి పార్టీని ఓడించేందుకు టిఆర్ఎస్ పార్టీకి సంపూర్ణ మద్దతు పలికామన్నారు. అలా అని రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తే సహించేది లేదని తప్పనిసరిగా పోరాడుతామన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారానికి 20 అంశాలతో కూడిన మెమొరండాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈనెల 29, 30, 31 తేదీలలో ఖమ్మం నగరంలో జరిగే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మూడవ మహాసభలు అత్యంత ప్రాధాన్యత కలిగినవని, ఈ మహాసభలకు కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరై విజయన్ హాజరవుతున్నారన్నారు. 29న జరిగే భారీ బహిరంగ సభకు రైతాంగం, వ్యవసాయ కూలీలు, యువత, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, జిల్లా నాయకులు గొడవర్తి నాగేశ్వరరావు, రాయల వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి, ఏటుకూరి రామారావు, రచ్చ నరసింహారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, బెల్లం లక్ష్మి పాల్గొన్నారు.

# ఖమ్మం నగరంలో

## మాజీ ఎంపీ పొంగులేటి పర్యటన



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం నగరంలో మంగళవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా జయనగర్ కాలనీలో జరిగిన మారం కరుణాకర్ రెడ్డి, ఎలక్ట్రికల్ డీఈ చుంచు రామకృష్ణ నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. రాఘవయ్య నగర్ లో జరిగిన నవీన్ నూతన గృహప్రవేశ వేడుకలోనూ పాల్గొన్నారు. అల్లీపురంలో జరిగిన మొగిలి శ్రీనివాసరెడ్డి కుమారుని వివాహ రిసెప్షన్ కు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. అనంతరం ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో ఖమ్మం పాస్టర్ ఫెలోషిప్ వారి ఆధ్వర్యంలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరిసోదరీమణులకు ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట కొణిజర్ల ఎంపీపీ గోసుమధు, కార్పొరేటర్ మలీదు జగన్, దుంపల రవి, చింతమళ్ల గురుమూర్తి, ఉమ్మినేని కృష్ణ, కానంగుల రాధాకృష్ణ, ఎయిర్టెల్ నరసింహారావు, బి. ఆదిత్య, యువనేత గోపి తదితరులు ఉన్నారు.



# బిజెపి విధానాలు ప్రజాస్వామ్యానికే పెను ప్రమాదం

## సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు




**నేలకోండపల్లి, కెరటం న్యూస్**

దేశంలో రాజ్యాంగ ధర్మాలను విస్మరిస్తున్న బిజెపి విధానాలు ప్రజాస్వామ్యానికే పెను ప్రమాదమని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. మంగళవారం నేలకొండపల్లి లోని రావెళ్ల భవనంలో సిపిఐ(ఎం) మండల జనరల్ బాడీ సమావేశం దుగ్గి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రానున్న రోజులలో బిజెపి రూపంలో అతిపెద్ద ప్రమాదాన్ని అడ్డుకునేందుకే మునుగోడు ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీకి సహకరించినట్టు తెలిపారు. మునుగోడులో కమ్యూనిస్టుల సహకారం లేకపోతే టిఆర్ఎస్ పార్టీ ఓడిపోయేదని సాక్షాత్తు అన్ని మీడియా సంస్థలు, పార్టీలు, మేధావులే విస్తృత ప్రచారం చేస్తున్నారన్నారు. దేశానికి వచ్చిన ప్రమాదం రాష్ట్రానికి రాకూడదనే ఉద్దేశంతోనే టిఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇచ్చామని అన్నారు. ఇప్పటికే దేశంలో బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను హరించేలా దుర్మార్గపు చర్యలకు పాల్పడుతుందన్నారు. బిజెపి పార్టీపై ప్రజలు ఎటువంటి వ్యతిరేక ప్రచారం చేసిన వారిపై నిర్బంధాలు ప్రయోగిస్తూ, అక్రమ కేసులు బనాయిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తుందన్నారు. ప్రధాని మోడీని హత్య చేసేందుకు కుట్ర చేశారని అభియోగంతో తప్పుడు కేసులు బనాయించి ప్రొఫెసర్లు, మేధావులను సైతం జైళ్ళ పాలు చేస్తున్నారన్నారు. తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగ హక్కులను హత్య చేసే బిజెపిని ఓడించేందుకు మునుగోడులో ముఖ్యమంత్రి కేసీఆర్ కు టిఆర్ఎస్ పార్టీకి కమ్యూనిస్టు పార్టీలు ఒక అస్త్రంగా ఉపయోగపడ్డాయన్నారు. కమ్యూనిస్టులు అవసరాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ నేడు గుర్తించారన్నారు. కమ్యూనిస్టులు టిఆర్ఎస్ పార్టీలు కలిసి పనిచేస్తే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10 కి 10 సీట్లు సునాయాసంగా గెలుస్తామని, ఇదే ప్రభావం రాష్ట్ర వ్యాప్తంగా ఉండబోతుందని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆత్మవిశ్వాసంతో ఉన్నారన్నారు. రాష్ట్రంలో బిజెపిని ఎదుర్కొనేందుకు అధికార టీఆర్ఎస్ పార్టీతో పొత్తుకు అంగీకరించాల్సిన పరిస్థితి వచ్చిన ఆ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తే ఖచ్చితంగా సమస్యలపై పోరాడుతామన్నారు. రానున్న రోజులలో పార్టీ కార్యకర్తలు ప్రజా సమస్యలపై విస్తృతంగా అధ్యయనం చేసి ఉద్యమాలను రూపొందించాలన్నారు. పార్టీ ఇచ్చిన ప్రతి పిలుపులో మెలిటెన్సీగా పాల్గొంటూ సమర్ధవంతంగా పని చేయాలన్నారు. సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈనెల 29, 30, 31 తేదీలలో ఖమ్మం నగరంలో జరిగే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మూడో మహాసభలు రాబోయే ఎన్నికలలో తీవ్ర ప్రభావాన్ని చూపించబోతున్నాయన్నారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన ఈ మహాసభలలో వ్యవసాయ సంక్షోభం, రైతులు, వ్యవసాయ కూలీల స్థితిగతులపై చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను రూపొందించడం జరుగుతుందన్నారు. కేరళ ముఖ్యమంత్రి పిన్నరై విజయన్ హాజరయ్యే ఈ మహాసభలకు రైతులు వ్యవసాయ కార్మికులు అన్ని వర్గాల ప్రజానీకం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, రాయల వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి కె.వి రామిరెడ్డి, నాయకులు ఏటుకూరి రామారావు, రచ్చ నరసింహారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, రాసాల కనకయ్య, బెల్లం లక్ష్మి, కట్టెకోల వెంకటేశ్వర్లు, మారుతి కొండలరావు, దేగల వెంకటేశ్వరరావు, రాసాల నవీన్, ఎరదేశి నరసింహారావు, ఎడ్ల తిరుపతిరావు, ఏలూరి రంగారావు, బలుసు హనుమంతరావు, కోదండ రామారావు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధువు, వరులను ఆశీర్వాందించిన :ఎమ్మెల్యే సండ్ర



**తల్లాడ : కెరటం న్యూస్**

తల్లాడ పట్టణం నారాయణ పురం గ్రామానికి చెందిన ముకర. చార్లెస్ –రజిత దంపతుల కుమార్తె సోని – శ్రీకాంత్ ల నూతన వధువు వరులను ఆశీర్వాదించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఈ కార్యక్రమం లో ఎంపీపీ దొడ్డ. శ్రీనివాస రావు, బి. ఆర్. యస్ మండల అధ్యక్షులు రెడ్డం. వీరమోహన్ రెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షులు దుగ్గిదేవర. వెంకటలాల్, వైరా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ దూపాటి. భద్రరాజు,నీలాద్రి ఆలయ డైరెక్టర్ పెరిక. నాగేశ్వరావు, బి. ఆర్. యస్ పట్టణ అధ్యక్షులు జి. వి. ఆర్, మాజీ జడ్పీటీసీ ముకర. ప్రసాద్, చార్లెస్, సురేష్, వార్డు మెంబెర్ రఘు, ఉపసర్పంచ్ గుండ్ల. వెంకటి, బి. ఆర్. యస్ జోనల్ అధ్యక్షులు దగ్గుల. శ్రీనివాస రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పిఎస్ అలియా తండా ప్రధానోపాధ్యాయులకు

# జాతీయ కళా రత్న అవార్డు



**ఖమ్మం. కెరటం న్యూస్**

పిఎస్ అలియా తండా ప్రధానోపాధ్యాయులు జానపద కళాకారులు గేయ రచయిత సినీ నటులు సామాజిక స్పృహ కలిగిన స్నేహశీలి వృత్తి నిబద్ధత కలిగిన ఉపాధ్యాయుడు ఆటపాటలందు అందవేసిన చేయి భావితరాలకు బాసటగా నిత్య విద్యార్థిగా భావితరాలకు గురువుగా ఎందరికో చిరపరిచితుడుగా డూప్ బాబు మోహన్ గా పేరు తెచ్చుకున్న కామల్ల సుందర్ బహుజన సాహిత్య అకాడమీ జాతీయ సంస్థ నుండి జాతీయ కళా రత్న అవార్డు అందుకోవడం ఆనందదాయకం సుందర్ కి తగిన పురస్కారంగా భావిస్తూ ఇలాంటి జాతీయ పురస్కారాలు మరెన్నో అందుకోవాలని కళామతల్లి దీవెనలు సదా ఉండాలని ఈ అవార్డు ద్వారా మరింత చైతన్యవంతమైన కళాకారులుగా ఎదగాలని పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిలో ఆదర్శ ఉపాధ్యాయుడిగా నిలవాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు. అభినందనలు తెలియజేస్తున్నారు

# భహిరంగ సభను జయప్రదం చేయండి

## సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి

**భద్రాచలం, కెరటం న్యూస్**

భద్రాచల పట్టణంలోని రాజపేట కాలనీలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల సందర్భంగా జండా ఆవిష్కరణలు జరిగినాయి ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి మాట్లాడుతూ ఈనెల 29 నుంచి 31 వరకు ఖమ్మం లోజరిగే రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని 29వ తేదీన ఖమ్మంలో భారీ బహిరంగ సభ ఉన్నందున ప్రజలు వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ పని కల్పించడంలో వైఫల్యం చెందుతుందని చేసిన పనికి నిధులు ఇవ్వడంలో సకాలంలో ఇవ్వటం లేదని చిన్న సన్నకారు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక అనేకమంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని నిత్యవసర వస్తువులు రేట్లు విపరీతంగా పెరిగి సామాన్యులకు అందుబాటులో లేకుండా పోయాయని వీటన్నిటిపై మహాసభల్లో తీర్మానాలు చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు ఈ జెండా ఆవిష్కరణను సీనియర్ నాయకులు ఎం వివిఎస్ నారాయణ ,భూపతి ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎం రేణుక, పట్టణ కమిటీ సభ్యులుఎన్ లీలావతి ,డి లక్ష్మి ఎన్ నాగరాజు ,శాఖ కార్యదర్శి డి రామకృష్ణ ,కాకా రమణ, మరియు ఆ ప్రాంత ప్రజలు తదితరులుపాల్గొన్నారు



## విజయన్ సభకు
# గ్రౌండ్ పరిశీలన



ఖమ్మం టౌన్, కెరటం ఉ్యస్

కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రి భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు చేయడంపై ఖమ్మం జిల్లా సీపీఎం పార్టీ దృష్టి పెట్టింది. దీనిలో భాగంగా ఈనెల 29న ఖమ్మం నగరం %ూ=ఏదీ+చీ=% డిగ్రీ కాలేజీలో జరగబోతున్న భారీ బహిరంగ సభ ఏర్పాట్లను సీపీఎం జిల్లా నాయకులు పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సభా వేదిక, మీడియా, గ్రీన్ రూమ్ తదితర ఏర్పాట్లపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ చరిత్రలో నిలిచిపోయే విధంగా లక్షల మంది ప్రజలతో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు గ్రామాలు, పట్టణాలు, నగరాల్లో ప్రతి కుటుంబాన్ని పార్టీ కార్యకర్తలు కలిసి బహిరంగ సభకు రావాలని ఆహ్వానం చేసినట్లు తెలిపారు. కేరళ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి ముందు వుందని, కరోనా సమయంలో ప్రజలకు వెన్నుదన్నుగా లెఫ్ట్ ప్రభుత్వం వుంది అని చెప్పారు. విద్యా, వైద్యం రంగాలలో ప్రభుత్వా రంగాన్ని బాగా బలోపేతం చేసింది అని తెలిపారు. ఈ దేశానికి దిక్సూచిగా వున్న కేరళ రాష్ట్రం వుంది అని, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఖమ్మం రాబోతున్నారు అని లక్షల మంది ప్రజలు కదిలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, నాయకులు కళ్యాణం వెంకటేశ్వరరావు, బండి రమేష్, వై విక్రమ్ తదితరులు పాల్గొన్నారు

# బీఆర్ఎస్‌లో ఆటో కార్మికుల చేరిక

ఖమ్మం టౌన్, కెరటం ఉ్యస్

ఖమ్మం- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ క్యాంప్ ఆఫీసులో బీఆర్ఎస్‌కేవీ ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 60 మంది వెంకటాపాలెం గ్రామం ఆటో కార్మికులు బీఆర్ఎస్ పార్టీ లో చేరినారు కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి పిఏ చిరుమామిళ్ల కిరణ్, బీఆర్ఎస్‌కేవీ రాష్ట్ర కార్యదర్శి టీఏటీయూ జిల్లా అధ్యక్షుడు పాల్వంచ కృష్ణ, బీఆర్ఎస్‌కేవీ జిల్లా అధ్యక్షులు ఎండీవై పాషా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆటో కార్మికులకు కెసిఆర్ ప్రభుత్వం ఐదు లక్షల ప్రమాద బీమా మరియు రోడ్ టాక్స్ రద్దు చేయడం జరిగిందని అలాగే ఖమ్మం జిల్లాలో వున్న ఆటో కార్మికులకు అండగా మన రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అండదండలు ఉంటాయని వారు తెలిపారు. పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీఏటీయూ నగర అధ్యక్షులు వేమా సెల్వరాజ్, నగర ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్ గుప్తా, ఉపాధ్యక్షులు మేష ఆంజనేయులు, చౌదరి, నాయుడు, గోపి, శ్రీను ఆటో కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మికులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు.





## నవ దంపతులకు
# ఎమ్మెల్సీ తాతా మధు ఆశీర్వాదం



ఖమ్మం టౌన్, కెరటం ఉ్యస్

నూతన దంపతులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఖమ్మం నగరంలో మొగిలి శ్రీనివాస్ రెడ్డి, మొగిలి అనిత కుమారుడి వివాహం జరిగిన సందర్భంగా స్వయంగా వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు, నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసి జయంత్‌రెడ్డి వెడ్స్ సౌమ్యా లను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ వెంట కార్పోరేటర్ శీలంశెట్టి వీరభద్రం, చుంచు విజయ్ కుమార్, ఇతర ముఖ్యులు పాల్గొన్నారు.

## నేడు ఖమ్మం గుమ్మానికి
# మాజీ సీఎం చంద్రబాబు

**టీడీపీ అధినేత పర్యటన విజయవంతం చెయ్యండి...కూరపాటి**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ పార్లమెంటు అధ్యక్షులు కూరపాటి

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ సీఎం చంద్రబాబు నాయుడు నేడు ఖమ్మం జిల్లా పర్యటనకు రానున్నారు. ఆయన రాకకోసం టీడీపీ జిల్లా నాయకత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. ప్రధానంగా ఖమ్మం జిల్లా సరిహద్దునుండి చంద్రబాబుకు స్వాగతం పలికి, ఆయనను సభకు తీసుకుని వచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే ఖమ్మం జిల్లా కేంద్రంలో పలు చోట్ల భారీగా హోర్డింగులు పెట్టారు. స్వాగత ద్వారాలు ఏర్పాటుచేశారు. వేలాది మందితో సభ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్టు టీడీపీ పార్లమెంటు కమిటీ అధ్యక్షులు కూరపాటి వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం ఖమ్మంలోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కూరపాటి వెంకటేశ్వర్లు, ఆ పార్టీ సీనియర్ నాయకులు డా.వాసిరెడ్డి రామనాథం, రాష్ట్ర నాయకులు చంద్రహాస్ తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ నాయకత్వంలో టీడీపీ పూర్వ వైభవం సాధిస్తుందన్నారు. అందుకు గాను నేడు ఖమ్మం గుమ్మంలోఅడగుపెడుతున్న చంద్రబాబు నాయుడికి ఘనస్వాగతం పలికేందుకు భారీ ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. ఖమ్మం నగరం పసుపుమయమైందనీ, సర్దార్ పటేల్ స్టేడియం పచ్చతోరణ మైందన్నారు. ఖమ్మం జిల్లాకు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వస్తున్న సందర్భంలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయగా, ఈ సభను సక్సెస్ చేసేందుకు జిల్లా వ్యాప్తంగా సమావేశాలు నిర్వహించి గ్రామ, మండల, డివిజన్, జిల్లా కమిటీలవ వరకూ భారీ ప్రచార కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు.

**భారీగా ఏర్పాట్లు**

నేడు చంద్రబాబు రాక సందర్భంగా భారీగా ప్రజలు తరలివచ్చేందుకు అవకాశం ఉంది. ఇప్పటికే భారీ కౌటట్లు, హోర్డింగ్ లు, ప్లెక్సీలను ఏర్పాటు చేశారు. టీడీపీ పార్లమెంటు కమిటీ అధ్యక్షుడు కూరపాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో భారీగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఖమ్మం జిల్లా సరిహద్దు ప్రాంతమైన కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం సరిహద్దు వద్ద చంద్రబాబుకు ఘనంగా స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వేలాది మంది జనంను నాయకన్ గూడెం తీసుకెళ్లి అక్కడ నుంచి చంద్రబాబుకు ఘనస్వాగతం పలికేందుకు ఏర్పాటుచేస్తున్నారు. భారీ మోటర్ సైకిల్ ర్యాలీగా ఖమ్మం వరకు చేరుకో వాలని ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే కూసుమంచి మండలంలోని కేశ్వాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన కాంస్య విగ్రహాన్ని చంద్రబాబు ప్రారం భించనున్నారు. అయితే ఎక్కడ చూసిన ఫ్లెక్సీలు, బ్యానర్లు వెలవడంతో ఖమ్మం నియోజకవర్గంలో టీడీపీ పునర్వ్యభవం వచ్చే అవకాశం ఉందని పలువురు భావిస్తున్నారు.

**బహిరంగ సభను విజయవంతం చెయ్యండి...కూరపాటి వెంకటేశ్వర్లు**

తెలంగాణ లో టిడిపి పునర్ వైభవానికి విజయశంఖారావం. సభ కలిసి వస్తుందని టీడీపీ పార్టీ జిల్లా అధ్యక్షులు కూరపాటి వెంకటేశ్వర్లు తెలిపారు. ఖమ్మం నగరంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రజల్లో అధికార పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని, కనీసం ఒకరు కూడా ఈ ప్రభుత్వంపై ఇష్టంగా లేరని అన్నారు. ఖమ్మంకేంద్రంగా సమరశంఖారావు పూరిస్తామని తెలిపారు. సీఎం కేసీఆర్ ఈ బహిర సభకు హాజరవుతున్నారని తెలిపారు. రాబోయే రోజుల లో అన్ని సామాజిక వర్గాలు చంద్రబాబుతో కలసి నడవబోతున్నాయని, తెలంగాణ లో టిడిపి కి పునర్ వైభవం ఖాయమని అన్నారు. చంద్రబాబు సభకు జనం స్వచ్ఛందంగా తరలిస్తున్నారని తెలిపారు. సుమారు లక్ష నుంచి లక్షన్నర మంది పార్టీ కార్యకర్తలు, నాయకులు తరలివస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా టీడీపీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గ్రామగ్రామానా ముమ్మరంగా ప్రచారం చేశామని అన్నారు. లక్షలాధి కరపత్రాలతో ఇంటింటికి తెలుగుదేశం నినాదంతో ప్రచారం చేశామన్నారు. అలాగే సర్దార్ పటేల్ స్టేడియం మొత్తం పసుపుమయమైందని అన్నారు. జాతీయ రహదారులతో పాటు గ్రామీణ రహదారులు వారి గా పెద్దపెద్ద హోర్డింగ్, ప్లెక్సీలను ఏర్పాటు చేశామన్నారు. ఈ ప్రచారాన్ని చూసి ఇప్పటి వరకు నిస్తేజంగా ఉన్నా నాయకులు, కార్యకర్తలు కూడా మేము తెలుగుదేశం పార్టీలోకి వస్తామని చెబుతున్నారని తెలిపారు. ప్రజలందరు పార్టీలకు అతీతంగా రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ నాయకులు, రాష్ట్ర పార్టీ నాయకులు చంద్రహాస్, కేతినేని హరీష్ చంద్ర, పార్టీ కార్యదర్శి గుత్తా సీతయ్య, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.